## సతి కోసం.. పతి ప్రచారం

* 12వ వార్డులో భార్య గెలుపు కోసం కృషిచేస్తున్న పులిమామిడి రాజు

2




www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

ఆదివారం 8, ఫిబ్రవరి 2026 పేజీలు:4


## కల్వకుర్తి పట్టణ ప్రగతి

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం..





* అభివృద్ధికి పట్టం కట్టండి
* మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 07:**

కల్వకుర్తి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. శనివారం మున్సిప ల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బ్యంగి రత్నమాల ఆనంద్ కుమార్, 16వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి లలిత, 17వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి షాన్ వాజ్ ఖాన్, 18వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నాజియా బేగంల వార్డులలో పొల్యూషన్ బోర్డు సభ్యులు బాలాజీసింగ్‌తో మిగతా 2లో..

## బిఆర్ఎస్ హయాంలోనే

# పట్టణాభివృద్ధి..





* బిఆర్ఎస్ 20, 21, 22వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు

**కల్వకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 07:**

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పట్టణాభివృద్ధి సాధ్యమని, టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ పాలనలో పల్లెలతోపాటు పట్టణాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని 20, 21, 22వ వార్డుల టిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు ఎడ్మ మంజుల భోజిరెడ్డి, గోరటి శివశంకర్, వివేకనందలు అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని 20, 21, 22 వార్డులలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి, కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ తమ అమూల్యమైన ఓటును కారు మిగతా 2లో..

# కల్వకుర్తి పట్టణ ప్రగతి కాంగ్రెస్‌తోనే..



(మొదటి పేజీ తరువాయి)

కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతు న్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ గత సాధారణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో 16వ వార్డు అభ్యర్థి లలిత కుమారుడైన రమాకాంత్ రెడ్డి పై మున్సిపల్ చైర్మన్ హోదాలో ఉండి చేయి చేసుకోవడం దారుణమని, ఉన్నత పదవిలో కొనసాగుతూ ప్రజాస్వామ్యాన్ని తన చేతిలోకి తీసుకోవడం ఆయన నిజ స్వరూపాన్ని చూపచిందని, మేము అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదని ఎవరిపై అక్రమంగా కేసులు పెట్టించలేదని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఇలాంటి అరాచక సంఘటనల పాల్పడే వ్యక్తులకు ఓటుతో బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే ఓటర్లను కోరారు.



కల్వకుర్తి పట్టణ రూపురేఖలు మార్చాలంటే హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులన్ను భారీ మెజారిటీతో గెలిపించాల ని కోరారు. ప్రస్తుత ప్రభుత్వానికి ఇంకా మూడేళ్ల పదవీకాలం ఉందని. ఈ సమయంలో కల్వకుర్తి రూపురేఖలు మార్చేలా నిధులు తీసుకువచ్చేందుకు అహర్నిశలు కృషి చేస్తానని. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్ వైపే ఉంటారనే నమ్మకం నాకుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ 13 వ అభ్యర్థి, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పట్టణ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

గుర్తుపై వేసి టిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. పట్టణంలోని పలు పురవీధులలో కాలనీవాసులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ బరిలో నిలిచిన టిఆర్ఎస్ అభ్యర్థులను ఓటర్లు స్వచ్ఛందంగా తమ ఓటును వేసి గెలిపించుకుంటామని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.





# సతి కోసం.. పతి ప్రచారం

- 12వ వార్డులో భార్య గెలుపు కోసం కృషిచేస్తున్న పులిమామిడి రాజు

(నేటి ఫోకస్‌న్యూస్/భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్)-ఫిబ్రవరి 7:

గతంలో భర్తలు ఎన్నికల్లో పోటీ చేస్తుంటే వారి భార్యలు ఇంటింటికి తిరిగి మహిళలకు బొట్టుపెట్టి ఓట్లు అభ్యర్థించేవారు. బరిలో ఉన్న తమ భర్తల కోసం ఎన్నికల ప్రచారంలో మునిగితేలేవారు. ప్రస్తుతం రిజర్వేషన్ల పుణ్యమా అని మున్సిపల్ ఎన్నికల్లో మహిళలకు 50శాతం సీట్లు కేటా యించారు. దీంతో ఎన్నో ఏళ్లుగా రాజకీయం చేస్తున్న నాయకులు రిజర్వేషన్లు మహిళలకు కేటాయించడంతో చేసేదేమిలేక వారి సతులను ఎన్నికల బరిలో ఉంచారు. దీంతో భార్యలు పోటి చేస్తుంటే వారి గెలుపుకోసం భర్త లు ప్రచారాలు కొనసాగిస్తున్నారు. అర్ధాంగిని ఎలాగైనా ఎన్నికల్లో కౌన్సిలర్‌గా గెలిపించేందుకు వారి వెంట జెండా పట్టుకొని ఇంటింటికి ప్రచారానికి వెళ్తున్నారు.

సదాశివపేట పట్టణంలోని 12 వ వార్డు నందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పులిమామిడి మమత పక్షాన 12 వ వార్డు నందు ప్రతి గడప గడపకు తిరిగి దండంపెడుతూ ప్రతి ఓటరుకు విజ్ఞప్తి చేస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని 12వ వార్డు ప్రతి ఓటరును అభ్యర్థించారు. ఇట్టి కార్యక్రమంలో 12వ వార్డు ఇంచార్జ్ వడ్ల బింబాధర్ చారీ, వార్డు ప్రజలు, పిఎంఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, ఖర్చర్ల హరీష్, అఖిల్, గుణాకర్, సుభాష్, మాణిక్యం, పరమదాసు, జగన్నాథం, నరేష్, వినయ్, వెంకటేశం, మనోజ్, అంజనేయులు గౌడ్, శ్రీనివాస్, మాలె శ్రీను, చీలం సురేష్, మహిళలు మాధవి, శశికళ, రాణి, పద్మ, మొదలగు వారు పాల్గొన్నారు.





